## రేపు ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణమ ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో ఈనెల 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండులో ముదిరాజ్‌ల ఆత్మగౌర సభ నిర్వహించడం జరుగుతుందని సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రద ం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సభను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్‌ను అయన అవిష్కరించి మాట్లాడారు. ముదిరాజ్‌ల జనాభా ప్రకారం మా హక్కులు మాకు కావాలన్నారు. రాజకీయంగా ముదిరాజ్‌లకు బిఆర్ఎస్ ఒక్క సీటు ఇవ్వకుండా చిన్న చూపు చూసిందన్నారు. ముదిరాజ్‌లను చిన్న చూపు చూసే రాజకీయ పార్టీలకు సమయం వచ్చినప్పుడు గుణపాఠం తప్పదన్నారు. బీసీ డీ నుంచి బీసీ ఎలోకి మార్చే వరకు ముదిరాజ్‌లు ఐక్యపోరాటాలు చేస్తారని తెలిపారు. హక్కుల సాధనకై సికింద్రాబాద్‌లో జరిగే సభకు తరలివచ్చి జయప్రదం చేద్దామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మల్యాల బాలరాజు, నర్సింహులు, కనకయ్య, నర్సింలు, శ్రీనివాస్, హరికిషన్, సుదర్శన్, యాదగిరి, రాజు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## సిఎం కెసిఆర్ బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించిన అదనపు కలెక్టర్

**దుబ్బాక, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీఎం కేసిఆర్ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపిడివో భాస్కర్‌శర్మ లతో కలిసి శుక్రవారం ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్న దృశ్యం



మంత్రి హరీష్‌రావుకే మా మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణం అందిస్తున్న వివిధ కుల సంఘాల నాయకులు

## సిద్దిపేటను దేశానికే ఆదర్శంగా నిలుపుతున్న మంత్రి హరీష్‌రావు

### జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో చిన్నకోడూరు మండలంలో గత ఎన్నికల్లో అన్ని మండలాల కంటే ఎక్కువ మెజార్టీ తెచ్చామని అదే తరహాలో త్వరలో జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీ అందిస్తామని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కామిని శ్రీనివాస్‌లు అన్నారు. మండల పరిధిలోని కర్మర్లపల్లి గ్రామ యాదవ సంఘం, సికింద్లాపూర్ గ్రామ రెడ్డి సంఘం, చిన్నకోడూరు బైండ్ల సంఘం, మండల ఈవెంట్స్ అసోసియేషన్‌లు మంత్రి హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణాలు చేసి శనివారం వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ సిద్దిపేట నియోజకవర్గాన్ని దేశంలోనే అదర్శంగా తీర్చిదిద్దుతున్న ఘనత మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. తిరిగి బిఆర్ఎస్ మూడో సారి విజయం సాధించి హాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న బిఆర్ఎస్ సర్కారుకు అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కామిని ఉమేష్ పాల్గొన్నారు.

## చిన్నారులను కనికరించని ఆర్టీసి.. డ్రైవర్‌పై ప్రభుత్వానికి ఫిర్యాదు

**హుస్నాబాద్, అక్టోబరు6, ప్రభాతవార్త :** నష్టాల బాట పయనించిన ఆర్టీసిని గట్టెక్కిందుకు నాడు చెయ్యె త్తిన చోటనే ఆపాలని సూచించిన ఆర్టీసి అధికారులు ప్రస్తుతం ప్రభుత్వంలో విలీనమయ్యాక తమకేంటే అనుకుని కనీసం చిన్నారులపై కూడా మానవత్వం చూకుండా బస్‌ను ఆపకుండా దూరంలోనే బస్‌ను ఆపుతూ ఇక్కట్లకు గురి చేసిన వైనమిది. ఈ ఘటన హుస్నాబాద్ డివిజన్‌లోని కోహెడ మండలం లక్ష్మీ పూర్ ప్రాంతంలోని ఓ చిన్నారికి జరిగింది. ఈ చిన్నారి సహజశ్రీ ఏడు సంవత్సరాల వయస్సు ఉంటుం ది. నిత్యం పాఠశాలకు వెళ్ళేందుకు లక్ష్మీపూర్ నుండి ఆర్టీసి బస్‌లో హుస్నాబాద్‌కు చేరుకుని తిరుగు ప్రయాణంలో రోజూ లక్ష్మీపూర్‌కు వస్తుంటుంది. గత మూడు రోజులుగా వరంగల్ 1 డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు నెంబర్ టిఎస్ 03 జడ్ 0292 హన్మకొండ నుండి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో లక్ష్మీపూర్ స్టేజివద్ద ఆపకుండా డ్రైవర్ వెళుతున్నాడని ఈ విషయంపై తాము డ్రైవర్‌తో ప్రాధేయ పడినప్పటికీ విన్పించుకుకోకుండా తనకు ఇష్టమొచ్చిన రీతిన స్టేజికి 800మీటర్ల దూరంలో ఆపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారి కుటుంబీకులు గుగులోతు శేఖర్ ఈ విషయంపై ఆర్టీసి ఎండి సజ్జనార్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్రమంత్రి హరీష్‌రావుకు సైతం దృష్టికి తీసకువెళ్ళినట్లు వివరించారు. ఇటీవల చిన్నారి విద్యార్థుల కొరకు ఆర్టీసి సంస్థ బస్సు సర్వీస్‌లను ఏర్పాటు చేసి మోడల్ స్కూళ్లకు పంపిస్తుండగా ఈ బస్సు డ్రైవర్ చిన్నారి విద్యార్థి పట్ల ఇలా వ్యవహరించడం చర్చనీయాంశమైంది.

## హరితహారం ఆగమాగం..

### మున్సిపల్ ఆవరణలో మొక్కల, ట్రీ గార్డులను ఇష్టారాజ్యంగా పడేసిన వైనం



ఎస్టీఓ కార్యాలయం పక్కన నాటకుండా వదిలేసిన హరితహారం మొక్కలు



మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వృధాగా పడేసిన ట్రీగార్డులు

**చేర్యాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హరితహారం కార్యక్రమాన్ని కొంత మంది అధికారులు, ప్రజాప్రతినిధులు పక్కదోవపట్టిస్తున్నారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం పేరా కోట్లాది రాపాయలు ఖర్చు చేస్తుంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వం చెబుతుంటే చేర్యాల మున్సిపల్ అధికారులు ప్రభుత్వ లక్ష్యానికి వ్యతిరేఖంగా పనిచేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తాత్కలికంగా ఉన్న మున్సిపల్ కార్యాలయ ఆవరణలో హరితహారం మొక్కలతో పాటు ట్రీ గార్డులను నాటకుండా ఇష్టారాజ్యంగా పడేశారు. కొన్ని మొక్కలను నాటడానికి తెచ్చి మున్సిపల్ ఆవరణలో వదిలేయడంతో అవి పూర్తిగా అక్కడే నాటుకపోవడంతో మళ్ళీ ఎక్కడ కూడా నాటకుండా పెరగాయి. మరి కొన్ని మొక్కలను కార్యాలయం ముందు, ఎస్‌టీవో పక్కన వృధాగ పడేశారు. నిత్యం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు గమనించి అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై అసహానం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల్లో పోషకాహార సమస్యల నివారణకు

# సిఎం అల్పాహార పథకం

### కలెక్టర్ రాజర్షిషా ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభం

**మెదక్ రూరల్, అక్టోబర్6 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముఖ్యంత్రి అల్పాహార పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు పోషకాహారం లబిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు అర్ధాకలితో పాఠశాలకు రావడంలో ప్రార్ధనా సమయంలో నీరసించి పోతారని, మధ్యాహ్న భోజన సమయానికి ఆకలితో అలమటిస్తారని గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అలాంటి విద్యార్థుల కోసం అల్పాహార పథకం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి మంచి పథకాలు దేశంలోనే లేవని, కంటి వెలుగు మన రాష్ట్రంలో ప్రారంభించిన తరువాత వేరే మూడు రాష్ట్రాల్లో ప్రారంభించారని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియాం కూడా ప్రారంభించుకున్నామని, మన ఊరు మన బడి కార్యక్రమాల బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ సౌజన్యంతో ప్రతి రోజూ మెను ప్రకారం అల్పాహారం అందించబడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థులకు పోషకాహారం లభించడంతో పాటు విద్యార్థుల హాజరు శాతం కూడా పెరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా జిల్లాలో 897 ప్రభుత్వ పాఠశాలల్లోని 84,554 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల పక్షపాతి అని, నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా పథకాలతో పాటు నిరుపేదల సంక్షేమం కోసం కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు వంటి ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఇప్పుడు విద్యార్థుల సంక్షేమం కోసం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పదికి పది జీపీఏ సాధిస్తే విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లిఖార్జునగౌడ్, మార్కెటింగ్ చైర్మన్ విజయపాల్, ఎంసీ చైర్మన్ బట్టి జగపతి, డీఈవో రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెదక్ ఆర్డీవో రాజేశ్వర్, సీడీపీవో స్వరూప, సహాయ సీడీపీవో వెంకటరమణ, వైద్య శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.



విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తింటున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు

### సిఎం అల్పాహార పథకం పేద పిల్లలకు వరం

**శివ్వంపేట, అక్టోబర్6 ప్రభాతవార్త:** మానవీయ కోణంలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రవేశపెట్టడం జరిగిందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డిలు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డిల చేతుల మీదుగా మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సుని తారెడ్డి మాట్లాడుతూ ఈ పథనం నిరుపేద విద్యార్థులకు వరం లాంటిదని, ఈ పథకం నిర్వహణ పనితీరును సమర్థ వంతంగా అమలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఆమె అన్నారు.

అనంతరం గూడూరు గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు వారు ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితారెడ్డిలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గూడూరు పంచాయితీ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసచారి, ఎంపీడీవో భారతి, మండల విద్యాధికారి కె.బుచ్చానాయక్, సర్పంచులు బాలమణి నరేందర్, స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, పార్వతి సత్యం, ఎంపీటీసీ సభ్యులు దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌ల సుడిగాలి పర్యటన



బూర్గుపల్లిలో రెడ్డి సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా అహ్మదీపూర్‌లో రెడ్డి, ఎస్సీ, గౌడ సంఘం కమ్యూనిటీహాళ్ళ శంకుస్థాపన చేయగా శేరిపల్లిలో బిసి కమ్యూనిటీహాల్ శంకుస్థాపన, పిడిచెడ్, ర్యాగట్లపల్లి, రిమ్మనగూడ, దాతర్‌పల్లి, అక్కారం, కోమటిబండ, రంగంపేట గ్రామాల్లో పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం చేశారు. ధర్మారెడ్డిపల్లిలో ప్రాథమిక పాఠశాల భవనం, అక్కారంలో గ్రంథాలయ భవనం, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. శ్రీగిరిపల్లిలో గౌడ సంఘం భవనికి, ధర్మారెడ్డిపల్లిలో రజక, కురుమ, రెడ్డి సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే వివిధ గ్రామాల్లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేయడంతో పాటు మహిళలకు బతుకమ్మ చీరలు, యువతకు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పది సంవత్సరాల కాలంలో దేశంలోనే రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కుల సంఘాల భవన నిర్మాణాలను ప్రతి గ్రామంలో చేపడుతున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకన్నా ఎక్కువ చేశారని, అందులో భాగంగానే ఇళ్ళులేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాకుండా బిసిలకు, మైనార్టీలకు లక్ష సహాయం అందించడం జరిగిందన్నారు. బతుకమ్మ సందర్భంగా రాష్ట్రంలో మహిళలు అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. మండలంలో అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని, మరోసారి కెసిఆర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇదిలా వుండగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు ఏ గ్రామానికి వెళ్ళినా కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. వారివెంట గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బెండె మధు, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి అమరావతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, పిఎసి ఎస్ చైర్మన్ జేజల వెంకట్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు వంటేరు విజయేందర్‌రెడ్డి, నవీన శ్రీనివాస్‌రెడ్డి, శిల్ప అశోక్, గునిశెట్టి బాల్‌చంద్రం, దాతర్‌పల్లి లక్ష్మణ్, భాస్కర్, తేరాల విజయ శ్రీనివాస్, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు అరిగె అశోక్, ఆంజనే యులు, నాయకులు వెంకట్‌గౌడ్, మాజీ జెడ్‌పిటిసి బొల్లారం ఎల్లయ్య పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా బిఆర్ఎస్ సర్కార్ : ఎమ్మెల్యే

**హుస్నాబాద్, అక్టోబరు6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని సాతధించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుతత్వం లక్ష్యంగాఎంచుకుని ముందుకు సాగుతోందని హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితెల సతీష్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు హుస్నాబబాద్ పట్టణంలో పలలు అభివృద్ధి పథకాల పనులకు శంఖుస్థాపనలు చేశారు. ప్రధానంగా హుస్నాబాద్ మార్కెట్‌కమిటీ ఆవరణలో అగ్నినమాపకకేంద్ర ం శశ్వత కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం పట్టణంలోని ఏడవవార్డులోని బిఎల్‌ఆర్ నగర్‌లో 25లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును ఆరంభించి తర్వాత 20లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్రానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం సతీష్‌కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీని అన్ని హంగులతో రూపుదిద్దుకునేలా చేస్తున్నామని ఈ నేపధ్యంలోనే హుస్నాబాద్ మున్సిపాలిటీ 2014లో జాతీయస్థాయికి ఎంపికై అవార్డును సాధించినట్లు ఆయన వివరించారు. 2014కు ముందు హుస్నాబాద్ ప్రాంతంలలోని ప్రాంతాలలోని పల్లెలు అన్ని గతుకుల రహదారులతో ఉండేవని ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలకు చక్కని రహదారులను నిర్మించి ఇక్కట్లను తొలగించామని చెప్పారు. గలీఖ్ల గల్లీకి రోడడ్లును వేసిన ఘనత తమ ప్రభుతత్వానికే దక్కుతుందన్నారు. హుస్నాబాద్‌లో డివిజన్ కార్యాలయాలతో పాటు జాతీయరహదారి మంజూరీ, ఆసుపత్రిలో మాతాశిశు ఆరోగ్యకేంద్రంల నెలక్పొలడం లాంటి అభవృద్ధి పనులను సాధించడం. అలాగే అగ్నిమాపక కేంద్రానికి శశ్వత ఉద్యోగులను నియమించేలా ప్రభుత్వం నుండి అనుమతి తీసుకుని 18మంది సిబ్బందిని నియమిండానికి మంజూరీ ఇవ్వడం జరిగిందని వొడితెల సతీష్‌కుమార్ చెప్పారు. పట్టణా భివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సహకారంతో హుస్నాబాద్ పట్టణం మరింత సరికొత్త రూపు సంతరించుకుంటుదని అనా న్నరు. అనంతరం ఎల్ఐసి ఏజెంట్‌ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ లియాఫీ భవన్ నిర్మించేందుకు 2గుంటల స్థలంతో పాటు భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్‌లు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మునిస్పల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయి లేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, లియాఫీ మాజీ అధ్యక్షులు దూడం నాగభూషణంతో పాటు తదితరులు పాల్గొనా న్నరు.



హుస్నాబాద్‌లో అగ్నిమాపక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సతీష్‌కుమార్

## సిద్దిపేట తెలంగాణకు మోడల్‌గా నిలిస్తే... తెలంగాణ దేశానికి మోడల్‌గా నిలుస్తుంది

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట తెలంగాణకు మోడల్‌గా నిలిస్తే...తెలంగాణ దేశానికి మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో శుక్రవారం రాత్రి నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు బీసీ బంద్ చెక్కులతో పాటు గృహాలక్ష్మీ మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. సిద్దిపేట విద్యాలయాలకు, అలయాలకు, రిజర్వాయర్లకు నిలయం గా మారిపోయిందన్నారు. సిద్దిపేటను ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. సిద్దిపేట ప్రజల దీవెనలు, సీఎం కెసిఆర్ అశీస్సులతో దేవుడు ఇచ్చిన శక్తి మేరకు సేవ చేస్తానని తెలిపారు. సిద్దిపేట ప్రజలు అదృష్టవంతులు అనేలా గౌరవం, పేరు ప్రతిష్టాలను పెంచానని తెలిపారు. పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి సిద్దిపేటలో వెయ్యి పడకల అసుపత్రిని నిర్మించామన్నా రు. అనాటి ఎన్నికల నినాదాలు నేడు నిజం చేసుకున్నామ న్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పడడంతో పాటు గోదావరి జలాలలు. రైలు తెచ్చుకున్నామన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తానని దీవెనలు అందించాల న్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మంజుల రాజనర్సు, మాణిక్యరెడ్డి, శ్రీదేవి, ధర్మవరం బ్రహ్మం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, వరల సురేష్, కాటం రఘురాం, గూడాల శ్రీకాంత్‌గౌడ్, సాకి అనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట పోలీసు కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎంపికైనా పోలీసు కానిస్టేబుల్స్ ఉద్యోగాలను మంత్రి హరీష్‌రావు సన్మానించారు.



లబ్దిదారునికి బీసీ బంధు చెక్కును అందిస్తున్న మంత్రి హరీష్‌రావు



సోమలింగం గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, అక్టోబర్6 ప్రభాతవార్త:** మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శుక్రవారం మెదక్ పట్టణంలో మొట్ట మొదటి మున్సిపల్ చైర్మన్ సోమలింగం గౌడ్, కామ్రేడ్ కేవల్ కిషన్‌ల విగ్రహాలను ఆవిష్కరించారు. మెదక్ పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలో ఉన్న డివైడర్లకు వివిద చోట్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహానుభావుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్‌కె. శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒమర్ నాయకులు కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### దేవి శరన్నవరాత్రి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏడుపాయల్లో నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడుపాయల అభివృద్ధికి ఇటీవల 100 కోట్లు మం జూరు చేసినట్లు గుర్తు చేశారు. ఈ నిధులతో ఆలయ అభివృ ద్ధితో పాటు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ధర్మకర్తలు మాణమ్మ కిషన్, సిద్ధిరాములు, వెంకటేశం, మనోహర్, నాగభూషణం, మోహన్‌రావు, సాయిలు, పెంటయ్య, చక్రపాణి, రఘువీర్, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, ఆగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ స్థానం కోసం సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, వాకిటి సునితారెడ్డిల విశ్వ ప్రయత్నాలు

**శివ్వంపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని స్థానాల అభ్యర్థుల పేర్లు అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. అందరిలాగే సిట్టింగ్‌లకు ఇచ్చిన విధంగా తనకు టికెట్ ఇవ్వాలని సిట్టింగ్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి మొండికేసి కూర్చున్నారు. నర్సాపూర్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి మంత్రిగా పనిచేశానని, ఇచ్చిన మాట ప్రకారంగానే నర్సా పూర్ నుండి స్థానం కల్పించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ అధిష్టానం నర్సా పూర్ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో పెట్టడంతో అన్ని మండలాల్లో ఉత్కంఠ నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లో తాను మూడోసారి పోటీ చేస్తానని ఖరాఖండిగా చెబుతున్న మదన్‌రెడ్డి, తనకు ఇప్పటికే టికెట్ ఖరారైనట్లు వాకిటి సునితా లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదంతా బాగానే ఉంది, అన్ని మండలాల్లో మెజార్టీ ప్రజాప్రతినిధులందరూ సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి మరోసారి స్థానం కల్పించాలని అధిష్టాన వర్గానికి సమాచారం పంపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సునితా లక్ష్మారెడ్డి మాత్రం తనకే స్థానం ఖరారైందన అన్ని మండలాల్లో పర్యటనలు ముమ్మరంగా సాగిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారంగానే కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చానని సునితా లక్ష్మారెడ్డి అంటున్నారు. మొదటి నుండి అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, పార్టీకి, ప్రభుత్వానికి మచ్చ లేకుండా పాలన సాగిస్తున్నానని సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అంటున్నారు.



శాకారం గ్రామంలో సర్పంచ్‌ను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**వర్గల్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ మండలం శాకారం, సీతారాంపల్లి, తునికిఖాల్సా, నాచారం గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేశారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బామల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వైస్ ఎంపిపి కడవల బాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, ఎంపిటిసి జయమ్మ భీమ్‌రెడ్డి, ఎంపిటిసి శ్యామల షాదుల్లాగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్కంటి సంతోష వెంకటేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్ కాపీలు అందజేత

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ఎంపికైన లబ్దిదారులకు గృహలక్ష్మి పథకంకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మి పథకం ద్వారా 3 లక్షల రూపాయలను మంజూరు చేయగా నేడు నిర్మాణం చేసుకుంటున్న 12వ వార్డు పరిధిలోని 12 లబ్దిదారులకు, 2వ వార్డు పరిధిలోని పలువురికి ప్రొసిడింగ్ కాపీలను అధికారులు, వార్డు కౌన్సిలర్‌లు సరాఫ్ సౌభాగ్య శ్యామ్, సుందర్‌సింగ్ అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరల పంపిణీ

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ పండుగకు కానుకగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టగా శుక్రవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ఆడపడుచులకు స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కావ్య దర్గయ్యలతో కలిసి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆడపడుచుల ఆత్మగౌరవం పెంపొందించేందుకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. కార్యక్రమంలో కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ఉపసర్పంచ్ అజాం, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, వార్డు సభ్యులు పర్శరాం, సిపి సుదర్శన్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎగుర్ల కనకయ్య, రేషన్ డీలర్ ఎల్లారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

**వర్ధరాజ్‌పూర్‌లో...**

**మర్కుక్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్‌లో శుక్రవారం సర్పంచ్ ప్రవీణ్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఆలయాల అభివృద్ధితో పాటు పండుగలకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ హిందూ, ముస్లీం, క్రైస్తవుల ముఖ్యమైన పండుగలకు ప్రభుత్వం తరపున దుస్తులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నల్ల నగేష్, అశోక్, లావణ్య వెంకటేశంగౌడ్, లక్ష్మి హన్మంతరెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

**జంగరాయి గ్రామంలో...**

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే బతుకమమ చీరలను సిఎం కేసీఆర్ పంపిణీ చేస్తున్నారని జంగరాయి గ్రామ సర్పంచి బందేల జ్యోతి అన్నారు. శుక్రవారం గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. అలాగే యువకులకు క్రీడా సామాగ్రిని కూడ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మహిళలు, నాయకులు ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

### మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, అక్టోబర్6 ప్రభాతవార్త:** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని రైతువేదికలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేయడంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. మహిళల పేరుతోనే గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూంలు తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందని వివరించారు. అదేవిధంగా యువతకు చదువుతోపాటు క్రీడలు అంతే ముఖ్యమన్నారు. గ్రామాలలో నెలకొల్పిన క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పం తులు, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, తహశీల్దార్ గ్రేసీబాయ్, ఎంపీడీవో రఫిక్‌ఉన్నీసా, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు కుంట్ల రాములు, నరేష్, విఠల్‌గౌడ్, శంకర్ గౌడ్, పున్నయ్య, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎంపిపి

**మర్కుక్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు దాత మండల కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్ సహకారంతో గ్లాసులు, ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు గతంలో యూనిఫాంతోపాటు గ్లాసులు, భోజనం ప్లేట్లను పంపిణీ చేసిన దాత సాహెర నరేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, ఏఎంసి డైరెక్టర్ రాందాస్‌గౌడ్, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నాయ కులు తుమ్మల కనకయ్య, పిట్ల సత్యనారాయణ, నర్సింలు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశం, కనకారావు పాల్గొన్నారు.

### సబ్ కోర్టు మంజూరు పట్ల జేఏసీ హర్షం

**అల్లాదుర్గం, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** అల్లాదుర్గం సబ్ డివిజన్‌కు సబ్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేయడం హర్షనీయమని జేఏసీ నాయకులు కంచరి బ్రహ్మం, కాల రాములు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అల్లాదుర్గం అభివృద్ధి కోసం జేఏసీ తరపున 42 రోజులుగా దీక్షలు చేస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని అల్లాదుర్గం ప్రాంతంలో సబ్ కోర్టు ఏర్పాటు కావడంవల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని, దీనికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు, ప్రభుత్వానికి జేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు తెలపారు. ఇప్పటికైనా సబ్ డివిజన్ మంజూరైన ఎస్‌టీవో, గురుకుల పాఠశాల వెంటనే ఏర్పాటు చేస్తూ రెవెన్యూ డివిజన్ చేయాలని వారు కోరారు.

### బాధిత కుటుంబానికి మైనంపల్లి అండ...

**రామాయంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, చాకలి భూపాల్ అప్పుల బాధ భరించలేక గురువారం రాత్రి 10 గంటలకు ఆత్మహత్య చేసుకోగా విషయం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, డాక్టర్ రోహిత్‌లకు చెప్పగా వెంటనే ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి, వారి పిల్లలకు రూ. 25 వేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తానని, అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటుషాక్ తగిలి మరణించిన నల్ల దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం చేసి, అతని బిడ్డకు రూ.25వేల ఫిక్స్ డిపాజిట్ చేయిస్తానని అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన కోళ్ల రవితేజ కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి, భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# కుల వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి**

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** కులవృత్తిదారుల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో కులవృత్తులకు సంబంధించిన బిసి బంధు చెక్కులను నర్సాపూం పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి హాజరుకాగా రాష్ట్ర వేల్పేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అడిషనల్ కలెక్టర్ రమేశ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి, చిలుముల మదన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని 468 మంది కుల వృత్తిదారులకు బిసిబంధు పథకం కింద మంజూరైన ఒక్కొక్కరికి లక్ష రూపాయిల చెక్కులను పంపిణీ చేశారు. బిసి బంధు పథకం కింద దరకాస్తు చేసుకున్నవారికి రానట్లయితే నిరుత్సాహ పడకుండా అర్హులైన అందరికి ప్రభుత్వం మంజూరు చేసేందుకు కృషి



బిసిబంధు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

చేస్తుందని తెలిపారు. సిఎ కెసిఆర్ బిసిబంధు ప్రవేశ పెట్టగా కులవృత్తిదారులకు ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. బిసిలకు మేలు జరిగేవిదంగా ఈ బిసిబంధు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ బిసిబంధు చెక్కులను కులవృత్తి దారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రహుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న సిఎం కెసిఆర్ ను మూడవ సారి కూడ ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతిఒక్కరు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటీసి సభ్యులు బాబ్యానాయక్, పబ్బమహేశ్‌గుప్త, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, వెంకట్రామ్‌రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో ఆలయాలకు మహర్దశ

**మంత్రి సబితారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది / హైదారాబాద్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు జరిగేలా బీఆర్ఎస్ ప్రభు త్వం కృషిచేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. మహే శ్వరం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో రూ.కోటి నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆమె శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఆధ్యా త్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుంద న్నారు. పురాతన గుడుల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు, ప్రాచీన దేవాలయాకు మహర్దశ పట్టనుందన్నారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ నిత్యం పూజలు జరిగేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి శ్రీకా రం చుట్టిన్నట్లు మంత్రి తెలిపారు. బ్రాహ్మణుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పురాతన దేవాలయాకు రెండు విడుతలుగా మం జూరు అయిన సుమారు 8కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తు న్నట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గ అతి పురాతన ఆలయాలకు వహర్దశపట్టనుందన్నారు. రావిర్యాల జన్నయి గూడలో రూ.కోటి నిధులతో శ్రీ లక్ష్మినరసింహస్వాడి గుడి, ఫ్యాబ్ సిటిలోని బాలాపూర్‌లో అతి పురాతన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో, ఆ ర్‌కెపురం డివిజన్‌లోని ఖిలా మైసమ్మ దేవాలయానికి, తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లెలగూడ వెంకటేశ్వరస్వామి తదితర దేవాలయాకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంబించినట్లు తెలిపారు. ఆయా దేవాలయాలలో మౌళిక సదుపాయాల కల్పనకు, ఇతర అభివృద్ధి పనులకు, భక్తుల సౌకర్యాలకు ఈ నిధులు వినియోగించనున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా యాదాద్రి టెంపుల్‌ను పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. సిఎం కేసిఆర్ రాష్ట్రంలో అన్ని మతాలకు, కులాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

### అబద్దాలు చెప్పడంలో కెటిఆర్ దిట్ట : వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, అక్టోంబర్ 6, (ప్రభాతవార్త) :**

ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు అబద్దాలు చెప్పడంలో దిట్ట... ప్రజలను నిలువునా మోసం చేయడంలో తండ్రి, కొడుకులకు సాటి లేరు. అందుకే షాద్‌నగర్‌ను ముచ్చటగా మూడో సారి మోసం చేయడానికి ఇక్కడ బహిరంగ ఏర్పాటు చేశారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో కేటీఆర్ సభను ఉద్దేశించి మాట్లాడారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దర్శన్ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ...సిఎం కేసీఆర్ పెద్ద పిట్టల దొర అయితే, మంత్రి కేటీఆర్ చిన్న పిట్టల దోర అని, షాద్‌నగర్ ప్రాంతాని అభివృద్ధి చేస్తామని రెండు సార్లు మోసం చేశారేమో కాని, మూడో సారి మాత్రం బీఆర్ఎస్‌కు ఎలాంటి అవకాశం లేదని, ఈ ప్రాంత ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు. స్వయాన ముఖ్యమంత్రి కేసీఆరే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మిస్తానని హామీ ఇచ్చి నేటికి నేరవేర్చాలేకపోయారని ఆయన విమర్శించారు. షాద్‌నగర్‌లో 150 గ్రామపంచాయతీలు ఉంటే ఎన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించారని, నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆంధ్ర పాలకులు తెలంగాణ అన్ని రంగాల్లో మోసం చేశారని వాపోయిన నువ్వు నేడు తెలంగాణ రాష్ట్రంలో చేసేది ఏమిటని కేసీఆర్ అంటూ ఆయన ప్రశ్నించారు. కొత్తూరు వై జంక్షన్ నుంచి 17 కిలోమీటర్ల పాతజాతీయ రహదారిని నాలుగు లైన్లుగా మారుస్తామని మెనిఫెస్టోలో వేసుకున్న బీఆర్ఎస్ గడిచిన 5 ఏళ్లలో పూర్తి చేయలేకపోయారని ఆయన విమర్శించారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పుడు అధికారులతో సమన్వయంగా నిజమైన లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, కానీ నేడు దగాకోరు ప్రభుత్వ నిర్వహిస్తున్న ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని లో లోపల నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. అసలైన లబ్ధిదారులకు అందజే యాల్సిన డబుల్ బెడ్ రూం ఇండ్లను కేవలం వారి పార్టీ వారికి మాత్రమే కేటాయించుకున్నారు. సిద్దాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు 330 ఎకరాలు ఇస్తే బలవంతంగా గుంజుకొని ఆ భూములను ఐటీ హబ్‌కు కేటాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కేటీఆర్ దుర్మార్గాలను బట్టబయలు చేసి జైలుకు పం పించడం ఖాయమని ఆయన హెచ్చరించారు. మంత్రి కేటీఆర్ మాట్లాడిన అబద్దా లను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజలకు అర్థమయ్యే విధంగా త్వర లోనే గ్రామ గ్రామన వివరిస్తామని అన్నారు. రోడ్డు మార్గంలో వస్తే నిరసనలు, అడ్డుకోవడం జరుగుతుందని హెలిక్యాప్టర్‌లో వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్షా నాయకులను ముందస్తులు అరెస్టులు చేయించడంలోనే అర్థమవుతుం దని అధికార పార్టీకి ఎంత భయం ఉందో అని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, కార్మిక నాయకుడు రఘు, చెంది తిరుప తిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆగీరు రవికుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం లేదు

**శంషాబాద్ అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో పాటు ఆర్థిక ప్రణాళిక సంఘం ద్వారా వచ్చే నిధులను ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కేటాయించడం లేదని శంషాబాద్ మాజీ ఎంపిపి పెద్ద షాపూర్ ఎంపిటిసి సభ్యుడు చెక్కల ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లోని జనాభా ప్రతిపాదికన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులను కేటాయిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద పెద్ద షాపూర్ గ్రామానికి ప్రతి నెల రెండు లక్షల 82వేల రూపాయలు మంజూరు చేయాల్సి ఉండగా గత 11 నెలలుగా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు. ప్రతి నెల పంచాయతీలకు రావాల్సి న నిధులు ఇవ్వకపోగా విద్యుత్ బిల్లులను మాత్రం యధావిధిగా చెల్లించా లని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ సాదారణ నిధుల ద్వారా వచ్చే ఆధాయాన్ని కూడా ఏదో ఒక రూపంలో రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకుంటున్నదని చెక్క ఎల్లయ్య పేర్కొన్నా రు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద క్రీడా ప్రాంగ ణం చేపట్టగా దానికి సంబంధించిన నిధులను కూడా రాష్ట్రం ప్రభుత్వం చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దాదాపు నాలుగు లక్షలపైగా నిధు లు రావాల్సి ఉన్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా విడుదలైన నిధుల ను ముందుగా విద్యుత్ బకాయి బిల్లులకు చెల్లించాలని ఒత్తిడి చేసి వాటిని ప్రభుత్వ ఖాతాలో జమ చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన గ్రామాల్లో పారి శుధ్య పనులు, విధీ దీపాల ఏర్పాటు ఇలాంటి పనుల కూడా చేపట్ట లేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామపంచాయతీలకు నిధులను విడుదల చేయాలని ఎల్లయ్య డిమాం డ్ చేశారు. లేని పక్షంలో సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రజాప్రతిని ధులు, అందరూ కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**కోట్‌పల్లి, అక్టోబరు 6, ప్రభాతవార్త :**

సకల జనులకు సంపూర్ణ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన 47, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా కరీంపూర్, ఎన్నారం, బార్వాద్, కొత్తపల్లిగ్రామాలలో 550, మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాల ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. పేదల కోసం సిఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడం జరిగిందన్నారు. గత పాలకులు పేదల ఏమిచేసింది లేదని తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ఎన్నో సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి పలనులు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అనంతరం గ్రామంలో మైనారిటీల అభ్యున్నతికి ప్రాధాన్యతను ఇస్తూ 32, లక్షల అభివృద్ధి ప ఎల ప్రొసీడింగ్ కాపీల ం మరియు మహిళా సోదరీమణులకు బతుకమ్మ చీరల ం పంపిణీ, యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. అదే విధంగా కరీంపూర్ గ్రామంలో 45, లక్షల సీసీ రోడ్లకు మరియు 20, లక్షల నిధులతో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ రైతుబంధు అధ్యక్షుడు సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫయాజుద్దీన్, ఎంపిటిసి బందయ్య, ఎంపీడీఓ లక్ష్మినారాయణ, తహశీల్దార్ అశాజ్యోతి, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

**బొంరాస్‌పేట్, అక్టోబర్6, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ దుద్యాల్ మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించా రు. పత్తి పంటల రక్షణ కోసం తీసుకోవాల్సి న జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎఈఓ మైనోద్దీన్, రైతు బంధు అధ్యక్షులు రమేష్, దుద్యాల్ రైతులు పాల్గొన్నారు.

### కానిస్టేబల్‌గా ఎంపికైన యువకులకు సన్మానం

**బొంరాస్‌పేట్, అక్టోబర్6, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితా లలో ఎంపికైన దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన చంద్రప్రకాష్, ధనుజ్ యాదవ్ అనే యువకులను తాలుక యాదవ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్ అధ్వర్యంలో పూలదండ శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నారాయణపేట్ జిల్లా నాయకులు శ్రీనివాస్ యాదవ్, నరేష్‌యాదవ్, గొర్రెల పెంపకందారుల సంఘం నాయ కులు వెంకటేష్ పటేల్, జిల్లా నాయకులు వెంకటయ్య యాదవ్, డాక్టర్, పూర్ణచందర్ యాదవ్, యునికుమార్, చంద్రశేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

**కుల్కచర్ల; అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పరిగి శాసన సభ్యులు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని పీరంపల్లి గ్రామంలో బుడిగె బాలమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తాను అందుబాటులో లేకపోయినా తన అనుచరుల ద్వార కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచేది కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రైతుభందు అధ్యక్షుడు కేబి రాజు, బిఆర్ఎస్‌నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### దౌల్తాబాద్ మండలంలో క్రీడా సామాగ్రి పంపిణీ

**దౌల్తాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త:**

ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం దౌల్తాబా ద్ మండలంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్నీ గ్రామాలకు క్రీడాప్రాంగణాలు నిర్మించి క్రీడాకారులకు సామాగ్రి ఉన్నా అన్నీ గ్రామాల యువకులకు క్రీడా కిట్లు అందిం చడం హర్షణీయం అన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీడీవో తిరుమల స్వామి, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, మద్దూర్ మండలాలకు చెందిన వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొడంగల్ మండల పరిధిలోని భవనమ్మతండా, భీమిలీతండాలతో పాటు మద్దూర్ మండలంలోని పెదిరిపాడు గ్రామానికి చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి కండువాలతో తిరుపతిరెడ్డి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి రేవంత్‌రెడ్డితోనే సాధ్యమన్నారు.

### ఆటపాటీల్లో కొడంగల్ గురుకుల విద్యార్థుల ప్రతిభ

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా మొత్తంలో ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల కళాశాలల ఆటపోటీల్లో అండర్-19లో కొడంగల్‌కు చెందిన గురుకుల కళాశాల విద్యార్దులు మంచి ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కకె. నారాయణరెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం విద్యార్దులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కబడ్డీ, పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, ఖోఖో, చెస్, క్యారమ్, షార్ట్‌పుట్, డిస్కస్ త్రో అటలతో పాటు 100,250,400,800,1600 మీటర్ల పరుగుపందెం పోటీల్లో కొడంగల్ గురుకుల విద్యార్దులు మొదటి బహుమతి సాధించిట్లు తెలిపారు.

### అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్

**కొడంగల్, అక్టోబర్ 6ప్రభాతవార్త**

మానసిక వికలాంగురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు కొడంగల్ సీఐ రాములు తెలిపారు. కేసుకు సంభందించి సీఐ కథనం మేరకు..కొడంగల్ మండల పరిధిలోని చిన్ననందిగామ గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్(20) ఈనెల 3న గ్రామానికి చెందిన ఒక మానసిక వికలాంగురాలను మానభంగం చేశాడు. ఈ మేరకు బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు మహ్మద్ అబ్దుల్‌ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



నర్సాపూర్‌లో కాంగ్రెస్ నాయకులను అడ్డుకొని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

## పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదు

**కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు**

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణా పంక్షన్ హాల్‌లో జరుగుతున్న బిసి బంధు కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం సరికాదని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, ఎంపిటీఇలు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కుల వృత్తులదారుల నుంచి 30 శాతం కమీషన్ తీసుకొని బిసిబంధు పథకం అనుకూలమైనవారికి ఇప్పించారని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసేందుకు వెళుతున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్‌చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అన్యాయాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేషం, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### లెర్నింగ్ లైసెన్స్, హెల్మెట్‌ల పంపిణీ

**మిరుదొడ్డి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** ఎంపి ప్రభాకర్‌రెడ్డి అదేశాలమేరకు మండలపరిధిలోని మల్లుపల్లిలో శుక్రవారం 115 మంది యువతకు లెర్నింగ్ లైసెన్స్, హెల్మెట్‌లను పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు పొగాకు అరుణ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి ప్రతి వాహనాదారుడు హెల్మెట్ ధరించడానికి ఉచితంగా పంపిణీచేయడం జరుగుతుందన్నారు. ఉచితంగా లర్నింగ్ లైసెన్స్, హెల్మెట్లు అందించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సిద్ది భూపతిగౌడ్, వడ్లూరి నర్సింహ్మారెడ్డి, గణపురం నారాయణ రెడ్డి, ధర్మయ్య, మల్లేశం, రాంరెడ్డి, స్వామి, రాజేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఎడ్యుకేషన్ హబ్‌లో గల బాలుర, బాలికల డిగ్రీ కళాశాలలకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యం బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ క్రీడా సామాగ్రి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కమిషనర్ విద్యాధర్, స్థానిక కౌన్సిలర్లు శీర్ల శ్యామల మల్లేష్, మామిడి విద్యారాణి శ్రీధర్, ప్రిన్సిపల్ ఉమాశశి, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### క్రీడలకు పెద్దపీట వేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం : సర్పంచ్

**గజ్వేల్, అక్టోబర్ 11 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బయ్యారం సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా యువతను క్రీడల వైపు మళ్ళించారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, శారీరక దృఢత్వం కలుగుతుందని, క్రీడల వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. సిఎం కెసిఆర్ మంచి ఉద్దేశ్యంతోనే గ్రామీణ యువతకు స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోహన్‌బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాక్ పోలింగ్

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ రవీందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటింగ్ విధానంపై అవగాహన, మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. ఓటహక్కు రాజ్యాంగంలో మనకు అందించిన ఆయుధమని సమాజంలో మార్పు రావాలంటే ఓటు హక్కు ప్రదానమైనదన్నారు. కుల, మత ప్రాంత, లింగ, జాతి, బాషా అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క పౌరులకు భారతరాజ్యాంగం ఓటుహక్కు కల్పించిందన్నారు. ఈమేరకు విద్యార్థులందరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. 18 ఏళ్ళు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొంటు ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు ప్రణీత, రాజేశ్వర్, జోత్స్న. శ్రీహరి, మాదవి, స్నేహ, పాండునాయక్, నాగరాజు రమాదేవి, అతిక్ ఫాతీమా, జానకి , నజీమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో అగ్నిమాపక కేంద్రం ప్రారంభం

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లో ఔట్‌సోర్స్ కింద ఉన్న అగ్నిమాపక కేంద్రాన్ని నిరంతర అగ్నిమాపక కేంద్రం కేటాయించడం జరిగింది. శుక్రవారం నిరంతర అగ్నిమాపక కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్‌పిటీసి సభ్యులు బాబ్యానాయక్, పబ్బమహేశ్‌గుప్త, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, వెంకట్రామ్‌రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, ఎంపిడిఓ మార్టిన్‌లూథర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ గణేశ్‌నాయుడుకు డాక్టరేట్

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో ఎస్ఈ విబాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న గణేశ్‌నాయుడుకి డాక్టరేట్ బిరుదు లభించింది. తమిళనాడులోని అన్నామలై విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.తిరు వెంకటనాథన్ మార్గదర్శకత్వంలో గణేశ్‌నాయుడు ఆటోమెటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ యూజింగ్ మిషన్ లెర్నింగ్ టెక్నిక్ అను పేర్లతో పరిశోదనలు చేశారు. ఇందుకుగాను తమిళనాడు గవర్నర్ తిరు ఆర్ఎన్ రవి చేతుల మీదుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గణేశ్‌నాయుడు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గణేశ్‌నాయుడును బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబె, సిఎస్బిఎస్ డాక్టర్ దశరథరామయ్య, తదితరులు ఆయనను అబినందించారు. ఈ సందర్భంగా గణేశ్‌నాయుడు మాట్లాడుతూ నాకు సహాయ సహకారాలు అందించిన బివిఆర్ఐటి యజామాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిర్బంధాలతో ఉద్యమాన్ని అపలేరు :

**సిపిఎం రాంచందర్**

**కందుకూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**

నిర్బంధాల ద్వారా అక్రమ అరెస్టుల ద్వారా కార్మికుల హక్కులను కాలరాయడం పాలకుల చేతకాని తనానికి నిదర్శనమని సిపిఎం జిల్లా నాయకులు డి.రాంచందర్ విమర్శించారు. హక్కుల సాధన కోసం ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్నబోజన కార్మికులు రోజుల తరబడి సమ్మెబాట పట్టగా వారి సమస్యలను గుర్తించి కుటుం బ పెద్దగా ప్రభుత్వం పరిష్కరించవలసింది పోయి సమస్యలను లిఖిత పూర్వ కంగా ప్రభుత్వంలోని ప్రతినిదులకు ఇవ్వడానికి మంత్రుల ఇవ్వడానికి వెలితే అక్ర మంగా అరెస్టులు చేయడం అసమర్దపాలనకు నిదర్శనమన్నారు. అక్రమ అరెసు ్టలు. నిర్బందాలకు నిరసనగా కార్మికులు సిఐటియు అద్వర్యంలో శుక్రవారం కందు కూరు మండల కేంద్రంలోని హైద్రాబాద్--శ్రీశైలం జాతీయ రహదారి రస్తారోకో నిర్వహించి కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని లేదంటే ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలోతగిన బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నా రని అయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్‌బుట్టి బాలరాజ్, గాదసత్యం, కుమార్, కిషన్, శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు.

